**G20 శిఖరాగ్ర సమావేశం 2025 సందర్భంగా ఇటలీ ప్రధాన మంత్రితో ప్రధాన మంత్రి భేటీ  (నవంబర్ 23, 2025)**

నవంబర్ 23, 2025

దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో నిర్వహించబడుతున్న G20 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ఇటాలియన్ రిపబ్లిక్ ప్రధాన మంత్రి శ్రీమతి జార్జియా మెలోనీ గారితో భారతదేశ ప్రధాన మంత్రి గౌరవనీయ శ్రీ నరేంద్ర మోదీ గారు భేటీ అయ్యారు. ఈ సంవత్సరం జూన్‌లో కెనడాలోని కననాస్కిస్‌లో G7 సమ్మిట్ సందర్భంగా ఇరువురు ప్రధానులు క్లుప్తంగా సంభాషించారు.

2. ఢిల్లీలో జరిగిన ఉగ్రవాద దాడి నేపథ్యంలో ప్రధాన మంత్రి మెలోనీ భారతదేశానికి సంఘీభావాన్ని వ్యక్తం చేశారు మరియు  ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి కలిసి పని చేసేందుకు ఇటలీ యొక్క బలమైన నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా, ఇరుదేశాల ప్రధాన మంత్రులు 'ఉగ్రవాదానికి అందించబడే ఆర్థిక సహకారాన్ని ఎదుర్కోవడానికి భారతదేశం-ఇటలీ సంయుక్త కార్యాచరణ'ను ఆమోదించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి మరియు ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (FATF) మరియు గ్లోబల్ కౌంటర్ టెర్రరిజం ఫోరమ్ (GCTF) సహా బహుళపక్ష వేదికలలో భాగస్వామ్యం కోసం ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడం ఈ కార్యాచరణ యొక్క లక్ష్యం.

3.  వ్యాపారం మరియు పెట్టుబడి, రక్షణ, భద్రత, అంతరిక్షం, శాస్త్రం మరియు సాంకేతికత, విద్య మరియు ప్రజల మధ్య సంబంధాలు వంటి రంగాలలో ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యంలో అభివృద్ధిని ఇరు దేశాల ప్రధానులు సమీక్షించారు మరియు సానుకూల అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జాయింట్ స్ట్రాటెజిక్ యాక్షన్ ప్లాన్ 2025-29 పురోగతి పట్ల ఇరువురు నాయకులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

4.  ఆయా పరిశ్రమల దృఢ భాగస్వామ్యంతో ఈ సంవత్సరం న్యూఢిల్లీ మరియు బ్రెస్సియాలో నిర్వహించబడిన రెండు వ్యాపార సమావేశాలను ప్రధానులు స్వాగతించారు. ఆర్థిక వ్యవస్థల మధ్య పోటీతత్వాన్ని పెంచడం మరియు స్థిరమైన సరఫరా గొలుసులను నిర్మించడమే లక్ష్యంగా వ్యాపారం, సాంకేతికత, ఆవిష్కరణ మరియు పెట్టుబడి భాగస్వామ్యాలను పెంచడానికి కొనసాగుతున్న ప్రయత్నాలను ప్రధానులు గమనించారు.

5. ఇటలీ అంతరిక్ష బృందం యొక్క ఇటీవలి భారతదేశ సందర్శనను ఇరు దేశాల ప్రధానులు ప్రశంసించారు, ఈ రంగంలో ఇది ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగం స్థాయిల్లో సహకారాన్ని పెంచుతుంది.

6.  పరస్పర ప్రయోజనకరమైన ఇండియా-యూరో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి  మరియు 2026 లో భారతదేశం ద్వారా నిర్వహించబడే AI ఇంపాక్ట్ సమ్మిట్ విజయానికి ఇటలీ యొక్క బలమైన మద్దతును ప్రధాన మంత్రి మెలోనీ పునరుద్ఘాటించారు.

7.  రెండు దేశాల మధ్య క్రమం తప్పకుండా నిర్వహించబడే ఉన్నత స్థాయి సంప్రదింపుల సంప్రదాయాన్ని ఈ పర్యటన పునరుద్ఘాటించింది. ప్రజాస్వామ్యం యొక్క ఉమ్మడి విలువలను పాటించడం, చట్టాల అనుసరణ మరియు సుస్థిరమైన అభివృద్ధి కోసం బహుళపక్ష మరియు అంతర్జాతీయ వేదికలపై కలిసి పని చేసేందుకు మరియు సమావేశాలను కొనసాగించేందుకు ఇరు దేశాల ప్రధానులు ఆశాభావం వ్యక్తం చేశారు.

జోహన్నెస్‌బర్గ్

నవంబర్ 23, 2025